విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 6, మే 2025

విశాలాంధ్ర-ఉరవకొండ: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన ఈనెల 9వ తేదీన అనంతపురం జిల్లాలో ఉంటుందని, పార్టీ నాయకులు, అభిమానులు, ప్రజలంతా హాజరై విజయవంతం చేయాలని రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పిలుపు నిచ్చారు. సోమవారం సాయంత్రం ఉరవకొండ, చిన్నముష్టూరు గ్రామ పరిధిలోని వజ్రకరూరు మండలం ఛాయాపురం గ్రామం వద్దనున్న హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ వెడల్పు పనులను, గ్రామసభ నిర్వహించేందుకు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల వద్ద స్థలాన్ని కలెక్టర్ వినోద్ కుమార్, ఎస్పీ పి.జగదీష్‌తో కలిసి మంత్రి పరిశీలించారు. అనంతరం మంత్రి విలేకరులతో మాట్లాడుతూ ప్రధానంగా హంద్రీనీవా కాలువ సామర్థ్యాన్ని పెంచుతూ కాలువ వెడల్పు పనులు ప్రారంభమయ్యాయని, దాదాపు ఇప్పటికే 50, 60 శాతం పనులు పురోగతిలో కనిపిస్తున్నా యన్నారు. ముఖ్యమంత్రి వచ్చి ఎప్పటిలోపు పనులు పూర్తి చేయాలి, అనుకున్న ప్రణాళిక ప్రకారం పనులు జరుగుతు న్నాయా లేదా అనేది క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారన్నారు. ప్రభుత్వం లోకి వచ్చిన సంవత్సరంలోపే ఈ జిల్లాకు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న హంద్రీనీవా కాలువ వెడల్పు ప్రకటనలకే పరిమితం కాకుండా పనులను శరవేగంగా పరుగులు పెట్టించడం, ఆ పనులు కూడా జూలై 10వ తేదీలోపు పూర్తి కావాలని గడువు పెట్టడం జరిగిం దన్నారు. ఇప్పుడు వస్తున్న నీటికి రెట్టింపు తీసుకొచ్చే విధంగా హంద్రీనీవా కాలవను తయారు చేస్తున్నామన్నారు. ఎక్కడ స్ట్రక్చర్‌లు కట్టకుండా చిన్న చిన్న పిల్లకాలువలు తవ్వి కేవలం ఒక పంపుతో పనులు గతంలో హడావిడిగా చేస్తే 2014 - 19 మధ్యలో రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రిగా ఉమామహేశ్వరరావు ఉన్నప్పుడు

9న జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

మొట్టమొదటిసారి తీసుకువచ్చి ఎక్కడెక్కడ ఎంత ఖర్చు పెట్టాలి, ఏం వెడల్పు చేయాలి అనేది చూసి ఒక పంపుతో నడిచే దాన్ని ఆరు పంపులకు తీసుకెళ్లిన ఘనత కూడా మాకే దక్కుతుం దన్నారు. ఇవాళ ఆరు పంపులను 12 పంపులకు తీసుకెళ్లాలని అనుకుంటున్నామని, 12 పంపులు పనిచేసే లక్ష్యంగా పెట్టుకుని పని చేస్తున్నామన్నారు. హంద్రీనీవా కాలవ వెడల్పు పనులు పూర్తిస్థాయిలో చేపట్టాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన కోసం నాలుగైదు స్థలాలను చూసామని, రాగులపాడు, లత్తవరం, ఛాయాపురం గ్రామాలను పరిశీలిస్తున్నామని, ఎక్కడ పనులు జరుగుతుంటే అక్కడ ముఖ్యమంత్రి పర్యటించే అవకాశం ఉంటుందని, ఆ గ్రామంలో గ్రామ సభ జరుగుతుందన్నారు. ఆ గ్రామసభలో కేవలం గ్రామస్తులు మాత్రమే పాల్గొంటారని, ఆ గ్రామంలోని మహిళలు, యువకులు, రైతులతో ప్రత్యేకంగా మాట్లాడడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి పాల్గొనే కార్యక్రమానికి చాలా తక్కువ సమయం ఉందని, భారతదేశంలో ప్రతిష్టాత్మకంగా హిందూ పేపర్ వారు బెంగళూరులో ఒక కాంక్లేవ్ ఏర్పాటు చేశారని, మధ్యాహ్నం 02:30 గంటల నుంచి ఆ కాంక్లేవ్ మొదలవుతుందన్నారు. ముఖ్యమంత్రి జిల్లా పర్యటన ఈనెల 9వ తేదీన 11 గంటల నుంచి 1 గంట వరకు కేవలం రెండు గంటలు మాత్రమే కొనసాగే పరిస్థితి ఉంటుందన్నారు. వస్తూ వస్తూ ఏరియల్ వ్యూలోనే కాలువ పనులను సీఎం చూసుకుంటూ రావడం జరుగుతుందన్నారు. క్షేత్రస్థాయిలో కూడా మళ్లీ ఇక్కడ జరుగుతున్న పనులన్నీ చూసిన తర్వాత ముఖ్యమంత్రి మధ్యాహ్నం 1 గంటకు తిరిగి వెళ్తారని వెల్లడించారు.

నేడు ఏపీ ఈ సెట్ పరీక్ష

విశాలాంధ్ర-జెఎన్టియుఏ: ఏపీ ఈసెట్ పరీక్ష మంగళవారం నిర్వహిస్తున్నట్లు చైర్మన్, జేఎన్టీయూ వీసీ ఆచార్య హెచ్ సుదర్శన్ రావు పేర్కొన్నారు. సోమవారం జేఎన్టీయూలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఏపీ ఈసెట్ పరీక్ష వీసీ, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్ కృష్ణయ్య , కన్వీనర్ బి. దుర్గాప్రసాద్ పై పాత్రికేయ సమావేశం నిర్వహించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ.. ఏపీ ఈసెట్ పరీక్షకు అర్హత సాధించిన విద్యార్థులు బీటెక్‌లో రెండో సంవత్సరం ప్రవేశ పరీక్ష చేపట్టడం జరుగుతుందన్నారు. పరీక్షకు మొత్తం 35187 దరఖాస్తులు వచ్చాయని. రెండు సెషన్లలో నిర్వహించడం జరుగుతుందని ఉదయం 9 గంటల నుండి 12:00 వరకు, మధ్యాహ్నం 2 గంటలు నుండి 5 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. పరీక్షకు ఒక్క నిమిషం ఆలస్యమైన అనుమతి లేదన్నారు. 110 కేంద్రాలలో పరీక్ష చేపట్టడం జరుగుతుందని.. హైదరాబాదులో కూడా ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులు తమ హాల్ టికెట్ తో పాటు అప్లికేషన్ ఫామ్, గుర్తింపు కార్డును తీసుకుని పరీక్ష కేంద్రానికి ముందస్తుగా చేరుకోవాలని. ప్రశాంతంగా పరీక్షను రాయాలని సూచించారు.

మార్కెట్ అభివృద్ధికి కృషి చేయండి

విశాలాంధ్ర-రాప్తాడు : నియోజకవర్గ మార్కెట్ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. నగరంలోని ఆమె నివాసంలో సోమవారం రాప్తాడు మార్కెట్ కమిటీ నూతన సభ్యులతో సమావేశం అయ్యారు. మార్కెట్ అభివృద్ధి కోసం సభ్యులంతా కలసి పనిచేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు. ప్రభుత్వానికి మంచిపేరు వచ్చే విధంగా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్లు పంపు కొండప్ప, యాతం పోతులయ్య, ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శీనా, జనసేన సాకే పవన్, రాప్తాడు మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్, వైస్ చైర్మన్ గంగలకుంట కిష్ట, సభ్యులు పాల్గొన్నారు.

హాకీ అకాడమీలకు.. సనప విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర-ఆత్మకూరు : మండలంలోని సనప గ్రామానికి చెందిన ముగ్గురు హాకీ క్రీడాకారులు వివిధ హాకీ అకాడమీలకు ఎంపికయ్యారు. లక్ష్మి భోపాల్‌లోని జాతీయస్థాయి హాకీ అకాడమీకి, స్వీటీ హైదరాబాదులోని స్పోర్ట్ అథారిటీ అఫ్ ఇండియా అకాడమీకి, మంజూషా ఎస్ఆర్ఎం చెన్నైకు ఎంపికైనట్లు సనప హై స్కూల్ వ్యాయామ ఉపాధ్యాయులు గట్టు నాగరాజు తెలిపారు. లక్ష్మీ ప్రస్తుతం కర్ణాటకలోని మడికెర స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా హాస్టల్లో శిక్షణ పొందుతున్నది. స్వీటీ, మంజుష ఆర్.డీ.టీ హాకీ అకాడమీ అనంతపురంలో శిక్షణ పొందుతున్నారు (వీరు ముగ్గురు సనప హై స్కూల్‌లో 6 నుండి -8వ తరగతి వరకు చదివినారు) జాతీయస్థాయి హాకీ అకాడమీకి ఎంపికైన క్రీడాకారులు మున్ముందు అంతర్జాతీయ హాకీ పోటీలలో పాల్గొనే భారత జట్టుకు ఎంపికయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుందని వ్యాయామ ఉపాధ్యాయులు గట్టు నాగరాజు తెలిపారు. కుగ్రామమైన సనప నుంచి జాతీయ హాకీ అకాడమీకి ఎంపికైనందుకు సనప గ్రామస్తులు హాకీ క్రీడాకారిణి లక్ష్మి, స్వీటీ, మంజూషాకు అభినందనలు తెలియజేశారు.

బ్రహ్మోత్సవాలకు మంత్రికి ఆహ్వానం

విశాలాంధ్ర-ఉరవకొండ : పెన్న అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలకు విచ్చేయాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌ను ఆలయ కార్య నిర్వహణ అధికారి రమేష్ బాబు, ప్రధాన అర్చకులు ద్వారకానాథాచార్యులు, ఆహ్వానించారు. సోమవారం మంత్రి నివాసంలో ఆహ్వాన పత్రికను తీర్థ ప్రసాదాలను అందించారు..ఈనెల 9 నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయని 17వ తేదీన మహా రథోత్సవ కార్యక్రమం ఉంటుందని తెలియజేశారు. బ్రహ్మోత్సవాలకు హాజరై స్వామివారిని దర్శించుకోవాలని కోరారు.

భూసార పరీక్ష చేయించుకోండి

విశాలాంధ్ర-నార్పల : నార్పల-1 రైతు సేవ కేంద్రంలో భూసార పరీక్షా ఫలితాలు వాటి మీద రైతులకు అవగాహన సదస్సు వ్యవసాయ శాఖ రైతు సేవా సహకార సంఘం ఎఫ్ యాస్ సి ఎస్ నార్పల, ప్రాథమిక సహకార సంఘం పిఎసిఎస్, బి.పప్పూరు ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా భూసార పరీక్షల కేంద్రం వ్యవసాయ అధికారి ఎస్. ప్రతాప్ ప్రతి రైతు తప్పనిసరిగా సీజన్ ఆరంభంలో రైతు సేవా కేంద్రాల ద్వారా మట్టి పరీక్షలు పరీక్ష చేయించుకొని వాటి ఫలితాల ఆధారంగా ఎరువుల వాడకాన్ని చేసుకుంటే పెట్టుబడి తగ్గి నాణ్యమైన దిగుబడి పొందవచ్చునని చెప్పారు. సేంద్రియ ఎరువును తగిన మోతాదులో నేలకు అందజేయాలన్నారు. మండల వ్యవసాయ అధికారి సి.చన్న వీరస్వామి, రైతు సేవా సహకార సంఘం ప్రత్యేక అధికారి నార్పల ఎం.సుజన్, సీఈఓ భవాని ప్రసాద్‌రెడ్డి పాల్గొనారు.

స్మశాన వాటిక కేటాయించాలి

విశాలాంధ్ర-గుంతకల్లు : దోనముక్కల రోడ్డు కాలనీలో ఎవరైనా చనిపోతే వారు ఎక్కడ ఖననం చేయాలో దిక్కు తెలియని పరిస్థితిలో ఉన్నారని, వారికి స్మశాన వాటిక కేటాయించాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు వడ్డే రమేష్ సోమవారం స్థానిక ఆర్డిఓ ఆఫీస్‌లో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నాగభూషణంకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ, ధోనిముక్కల ప్రాంతం వాసులు ఎవరైనా చనిపోతే 4 కిలోమీటర్ల దూరంలో ఉన్న పాత గుంతకల్లు స్మశాన వాటికకు వెళ్లాల్సి ఉందని, అక్కడ ఆ స్థలం మొత్తం దాదాపు గోరీలతో నిండిపోయిందని, ఖననం చేసిన దానిలోనే మళ్లీ మళ్లీ ఖననం చేసే పరిస్థితి నెలకొందని చెప్పారు. వెంటనే స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి, పాత గుంతకల్ పట్టణ అధ్యక్షుడు వడ్డే రమేష్,గుర్రం సూర్యనారాయణ పాల్గొన్నారు

కార్మికులకు కనీస వేతనాలు పెంచాలి..

- నిర్లక్ష్యం వహిస్తే ప్రభుత్వ కార్యకలాపాలను అడ్డుకుంటాం
- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి హెచ్చరిక..
- కలెక్టరేట్‌కు కదం తొక్కిన కార్మిక రంగం

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: అసంఘటిత కార్మికుల పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నందుకు నిరసనగా సోమవారం జిల్లా ఏఐటియుసి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరు కార్యాలయానికి వేలాది మంది అసంఘటిత కార్మికులు కదం తొక్కారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.రాజారెడ్డి మాట్లాడుతూ కార్మికుల పట్ల కేంద్ర, ప్రభుత్వాలు వ్యతిరేక విధానాలపై దేశ వ్యాప్తంగా ఆందోళన చేయడం జరుగుతుందని ఇదే పద్ధతుల్లో నిర్లక్ష్యంగా వహిస్తే ప్రభుత్వ కార్యకలాపాలను అడ్డుకుంటామని రాజారెడ్డి పేర్కొన్నారు.

కనీస వేతనాలు నిర్ణయించే బోర్డును ఇంత వరకు ఆంధ్ర ప్రదేశ్‌లో ఏర్పాటు చేయకపోవడం సిగ్గు చేటన్నారు. గత నెలలో గోవాలో జరిగిన ఏఐటియుసి జాతీయ వర్కింగ్ కమిటీ సమావేశంలో దేశవ్యాప్తంగా ఉన్న కార్మికుల పరిస్థితులు పై విశ్లేషణ చేసి కనీస వేతనం 35 వేలు ఉండాలని తీర్మానం చేశామన్నారు,అందులో భాగంగా మన దేశంలో ఒక కుటుంబం బతకాలంటే కనీసం రూ.35 వేలు వేతనం ఉండాలన్నారు,ఎపి లో గత పది సంవత్సరాల నుండి వేతనాలు నిర్ణయించే బోర్డు లేకపోవడం వలన కార్మికులకు తీవ్ర నష్టం జరిగిందని, వెంటనే బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. కేంద్రంలో 8వ, రాష్ట్రంలో 12 వ పిఆర్సీ కమిటీలు వేయాలని రాజారెడ్డి డిమాండు చేశారు. లేని పక్షంలో మధ్యంతర భృతి వెంటనే ప్రకటించాలన్నారు. మున్సిపల్ శాఖలో రూ.21 వేలు, రూ.15 వేలు వేతనం ఇస్తుండగా, మెడికల్ రంగంలో రూ.16 వేలు, రూ.10 వేలు మాత్రమే ఇస్తున్నారని పార్ట్ టైం కంటెంజెంట్స్ గా పనిచేస్తున్న కార్మికులకు నాల్గు వేలు మాత్రమే ఇస్తున్నారని ఇతర శాఖల్లో కూడా వేతన వ్యత్యాసాలు ఉన్నాయన్నారు ఈ పద్ధతి సరైనది కాదన్నారు.అన్ని శాఖల కార్మికులకు ఓకే వేతనం నిర్ణయించాలన్నారు, ఏ శాఖ కార్మికులైనా ప్రతి నెలా ఒకటవ తేదీన వేతనం ఇవ్వాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్,నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్,ఆటో డ్రైవర్స్ యూనియన్ నగర అధ్యక్ష, కార్యదర్శులు దుర్గాప్రసాద్, కృష్ణానాయక్, హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణ,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి వేణుగోపాల్,జిల్లా సహాయ కార్యదర్శి శివకృష్ణ,నాగేంద్ర బాబు,తిరుమలయ్య,మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాయకులు నల్లమ్మ, వెంకటేష్, శోభా, భార్గవి, స్కూల్ స్వీపర్స్ వాచ్మెన్ల అధ్యక్ష, కార్యదర్శులు రఫీ, అసేన్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ విద్యాసంస్థల్లో ముందస్తు అడ్మిషన్లు అడ్డుకోవాలి

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: అనంతపురం జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ముందస్తు అడ్మిషన్లు ఫీజుల దోపిడీ, అధిక రేట్లతో పుస్తకాల వ్యాపారం అరికట్టాలని సోమవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో డీఈఓ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే కార్పొరేట్ విద్యాసంస్థలు ముందస్తు అడ్మిషన్ల పేరుతో తల్లితండ్రులకు మాయమాటలు చెప్పి రకరకాల గ్రూపుల పేర్లతో ఒకటవ తరగతికి రూ.70 వేల నుంచి లక్ష వరకు వసూలు చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలమయ్యారని విమర్శించారు. విద్యా సంసత్థ పేరుతో ముద్రించిన పుస్తకాలు ఒక్కో విద్యార్థి నుంచి రూ.9000 నుంచి రూ.15వేల వరకు ఒకటవ తరగతికి విక్రయిస్తున్నారని ఆరోపించారు. స్టేషనరీ వ్యాపారం చేయడం దురదృష్టకరం అన్నారు. జిల్లా విద్యా అధికారుల

దృష్టికి అనేక సందర్భాల్లో వినతిపత్రాలు ధర్నాల రూపంలో తెలియజేసిన చర్యలు తీసుకోకపోవడం సిగ్గు చేటన్నారు. ఇప్పటికైనా డీఈఓ స్పందించి కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీ అరికట్టాలని డిమాండు చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వంశీ జిల్లా సహాయ కార్యదర్శి చందు నగర అధ్యక్షులు మంజునాథ్ కోశాధికారి నాని సహాయ కార్యదర్శి సమీర్ నాయకులు తరుణ్, వరుణ్, థౌకిర్, హర్షద్, ఆశిష్, ప్రవీణ్ పాల్గొన్నారు.

కార్మికులకు కనీస వేతనం రూ.35 వేలుగా నిర్ణయించాలి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి

విశాలాంధ్ర-అనంతపురం: ఏపీలో కనీస వేతనాలు నిర్ణయించే బోర్డును ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి డిమాండ్ చేశారు. కార్మికుల వేతనాల సమస్యలపై ఏఐటీయూసీ దేశవ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం అనంతపురం సంఘమేష్ సర్కిల్ నుండి ర్యాలీ నిర్వహించి కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం ఏఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ... గత నెలలో గోవాలో జరిగిన ఏఐటీయూసీ జాతీయ వర్కింగ్ కమిటీలో దేశవ్యాప్తంగా ఉన్న కార్మికుల పరిస్థితులు పై విశ్లేషణ చేసి కనీస వేతనం 35 వేలు ఉండాలని తీర్మానం చేశామన్నారు. ఏపీలో గత పది సంవత్సరాల నుండి వేతనాలు నిర్ణయించే బోర్డు లేకపోవడం వల్ల కార్మికులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే బోర్డు ఏర్పాటుచేయాలన్నారు. కేంద్రంలో 8వ, రాష్ట్రంలో 12వ పిఆర్సీ కమిటీలు వేయాల్సి ఉందన్నారు, మధ్యంతర భృతి వెంటనే ప్రకటించాలన్నారు. కార్మిక సంఘాలతో సంప్రదింపులు జరిపి కనీస వేతనాలు నిర్ణయించాలన్నారు. మున్సిపల్ శాఖలో 21 వేలు, 15 వేలు వేతనం ఇస్తుండగా, మెడికల్ రంగంలో 16 వేలు, రూ.10 వేలు ఇస్తున్నారని పార్టైమ్ కంటెంజెంట్స్‌గా పనిచేస్తున్న కార్మికులకు 4 వేలు మాత్రమే ఇస్తున్నారని ఇతర శాఖల్లో కూడా వేతన వ్యత్యాసాలు ఉన్నాయన్నారు. అన్ని శాఖల కార్మికులకు ఓకే వేతనం నిర్ణయించాలన్నారు. ఏ శాఖ కార్మికులైనా ప్రతి నెలా 1 వ తేదీ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్, నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్,ఆటో డ్రైవర్స్ యూనియన్ నగర అధ్యక్ష,కార్యదర్శులు దుర్గాప్రసాద్, కృష్ణానాయక్, హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి వేణుగోపాల్,జిల్లా సహాయ కార్యదర్శి శివకృష్ణ, నాగేంద్ర బాబు, తిరుమలయ్య, మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాయకులు నల్లమ్మ, వెంకటేష్, శోభా, భార్గవి,స్కూల్ స్వీపర్స్, వాచ్మెన్ల అధ్యక్ష, కార్యదర్శులు రఫీ, అసేన్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్డిటి సేవలు ఆగితే నిరుపేదల నిరుపేదల జీవితాలు అంధకారం

సిపిఐ తాలూకా సహాయ కార్యదర్శి మహాదేవ్

విశాలాంధ్ర-శెట్టూరు: కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ)కు ఫారిన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ (ఎఫ్సీఆర్ఎ) కింద వివిధ దేశాల నుంచి అందే సహాయం పునరుద్ధరణకు ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని సీపీఐ తాలూకా సహాయ కార్యదర్శి మహాదేవ్, ఆర్డిటి పాఠశాల పూర్వ విద్యార్థులు ఎమ్మెస్ రాయుడు, ఆదిశేషు, చెవుల క్రిష్టప్ప, గ్రామ సర్పంచ్ కుమార్, టైలర్ వన్నూరు స్వామి డిమాండ్ చేశారు సోమవారం సేవ్ ఆర్డిటి నిరసన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టారు. ముందుగా అంబేద్కర్, ఫాదర్ ఫెరీర్ విగ్రహాలకు పూలమాలవేసి పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ గ్రామ వీధిలో మహిళలు చిన్నారులు వివిధ పార్టీ నాయకులు తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం మాట్లాడుతూ ఆర్డీటీ ముఖ్యంగా కరువు పీడిత ప్రాంతాల్లో 'ఫుడ్-ఫర్-వర్క్' కార్యక్రమాన్ని ప్రారంభించి పేదరిక నిర్మూలనే ధ్యేయంగా వేలాదిగా బావులు తవ్వటం, లక్షలాది గృహాల నిర్మాణం, కుష్టు వ్యాధి కేంద్రం స్థాపన వంటి పనులు చేపట్టిందని వివరించారు. కూలీలను రైతులుగా మార్చడంలో, గిరిజన వర్గాల అభివృద్ధి కోసం ఆర్డీటీ ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యా సౌకర్యాలు మెరుగుపరచడానికి మొబైల్ లైబ్రరీలు, ట్యూషన్ స్కూళ్లు ఏర్పాటు చేయడంతోపాటు స్కాలర్షిప్లు అందిస్తోందని పేర్కొన్నారు. బత్తలపల్లి, కల్యాణదుర్గం, కనేకల్లో రెండు సెకండరీ ఆసుపత్రులు, ఒక ప్రైమరీ హెల్త్కేర్ సెంటర్ స్థాపించిందని, రోజువారీ 3 వేల మంది పేదలు సేవలను ఉపయోగించుకుం టున్నారని తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం వృత్తి శిక్షణలు నిర్వహించిందన్నారు. ఫెర్రర్ మరణానంతరం ఆయన కుమారుడు మంచో ఫెర్రర్ పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలలో మన్ననలు పొందారన్నారు. కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థులు బొగ్గుల రామకృష్ణ లింగమయ్య,బోయ తిప్పేస్వామి, లింగప్ప రామన్న, పోస్ట్ రామకృష్ణ , ఆర్డిటి పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్డిటి సంస్థను కాపాడుకుందాం

విశాలాంధ్ర-శింగనమల : పుట్లూరు మండలంలో సిపిఐ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌ఛర్ సిపి రెన్యువల్ చేసి ఆర్‌డిటి సేవలను కొనసాగించాలని, కోరుతూ పుట్లూరు తాహసిల్దార్ కార్యాలయం దగ్గర సిపిఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. సిపిఐ పుట్లూరు మండల కార్యదర్శి డి.పెద్దయ్య మాట్లాడుతూ ఆర్‌డీటీ సంస్థ నిరుపేద, రైతు, కూలి ఎస్సీ, ఎస్టీ వెనుకబడిన వర్గాల పిల్లలకు ఉచిత ఉన్నతమైన విద్య, పేద పిల్లలకు క్రీడలలో శిక్షణ గుడ్డి, కుంటి, మూగ, చెవిటి పిల్లలకు గర్భిణీలు బాలింతలకు అనేక ఆరోగ్య సమస్యలకు సేవలందిస్తూ బడుగు బలహీన వర్గాల వారికి అభివృద్ధి అనేక పథకాలు అమలు చేస్తున్నదని పేర్కొన్నారు. ఆర్డిటి సంస్థకు వెంటనే ఎఫ్ఆర్‌సిపి రెన్యువల్ చేసి ఆర్‌డిటి సేవలు కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఓబుళపతి, పెద్దన్న, సురేంద్ర, సూరి, దేవరాజు, బాలరంగప్ప, పులి, బాలనారాయణ, నారాయణమ్మ, పెద్దక్క, నాగమునెమ్మ, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

విశాలాంధ్ర-తాడిపత్రి: అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టి.రంగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల నియోజక వర్గ వ్యాప్తంగా వివిధ గ్రామాలలో కురిసిన అకాల వర్షాలకు, ఈదురు గాలులకు అరటి, మామిడి, దానిమ్మ, బొప్పాయి, మొక్కజొన్న, జామ, తదితర పంటలు కోత సమయంలో పంటలు నష్టపోయాయని పేర్కొన్నారు. ఈ నష్టాన్ని అప్పులను తట్టుకోలేక పలువురు రైతులు ఆత్మహత్య ప్రయత్నాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో మండల స్థాయి అధికారులు పంటల నష్టం అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపిన కూడా ఇంతవరకు రైతులకు ఎలాంటి సహకారం అందించలేదన్నారు. రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నాగ రంగయ్య రైతులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు త్వరితగతిన పరిష్కరించండి....

శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

విశాలాంధ్ర-శింగనమల: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పలు సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో బుక్కరాయసముద్రం గ్రామపంచాయతీలోని షిర్డీ సాయి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పాల్గొని,ప్రజల నుండి వివిధ రకాల సమస్యలపై 400 పైగా అర్జీలను స్వీకరించి పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు అందజేశారు. ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ ప్రధానంగా తాగునీటి సమస్యలు రెవెన్యూ సమస్యలపై అధికంగా అర్జీలు వచ్చాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక గ్రామాలలో నీటి సమస్యలు పరిష్కరించామని రానున్న రోజుల్లో మిగిలిన గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా శాశ్వత చర్యల నిమిత్తం ముందుకు

వెళ్తామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో చేసిన తప్పిదాల వల్ల జరిగిన రీసర్వేల వల్ల గ్రామాల్లో నష్టపోయిన అనేక మంది రైతులు అర్జీల రూపంలో వారి సమస్యలను తెలిపారని పేర్కొన్నారు.

అనుమతి లేని ఫ్లెక్సీలను తొలగించాలి

విశాలాంధ్ర-గుంతకల్లు : విద్యార్థుల తల్లిదండ్రులను మభ్యపెట్టేందుకు పట్టణంలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలను సోమ వారం స్థానిక గుంతకల్ మున్సిపల్ కమిషనర్‌కి ఏఐఎస్ఎఫ్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ పట్టణ సహాయ కార్యదర్శి ఫర్హాన్ మాట్లాడుతూ ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు నిబంధనలకు విరుద్ధంగా గుంతకల్ పట్టణ వ్యాప్తంగా 10వ తరగతి, ఇంటర్ ఫలితాల ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తున్నారని, తక్షణమే ఆ ఫ్లెక్సీలను తొలగించాలని కోరారు. అదేవిధంగా నూతన విద్యా సంవత్సరానికి ముందుగానే అడ్మిషన్ల కోసం ప్రచారం చేస్తూ ప్రభుత్వ విద్యాసంస్థల పునాదులను కూలగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారని దీనిపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ నాయకులు ముస్తఫా, హర్షద్, భాస్కర్, ఫరూక్, రేహబెర్ పాల్గొన్నారు.

వ్యవసాయ సహకార సంఘం సమావేశానికి హాజరుకండి..

విశాలాంధ్ర-డి.హీరేహాళ్ : మండలంలోని ఓబులాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సభ్యులంతా 16వ తేదీ శుక్రవారం జరిగే సమావేశంలో పాల్గొని సహకార సంఘం పునరుద్దీకరణ, వివిధ అంశాలపై చర్చ జరపాలని బాధ్యులు సోమవారం ప్రకటనలో కోరారు. ఓబులాపురం సచివాలయ ఆవరణలో ఉదయం 11 గంటలకు సమావేశం ఉంటుందని తెలిపారు.

ఉపాధి హామీ వేతనాలు చెల్లించాలి

విశాలాంధ్ర-నార్పల : మండల పరిధిలోని గడ్డంనాగేపల్లి గ్రామంలో ఉపాధి హామీ పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని సీపీఐ నాయకులు కోరారు. సోమవారం పెద్ద పెద్దయ్య అధ్యక్షత ఏర్పాటు చేసిన సమావేశంలో నార్పల మండల కార్యదర్శి గంగాధర మాట్లాడుతూ జాబ్ కార్డు ఉన్న ప్రతి ఉపాధి కూలీకి పని కల్పించాలి. 200 రోజుల పని దినాలు పెంచి రూ.700ల వేతనం ఇవ్వాలి. ఉపాధి హామీ పనులు జరగనున్న ప్రదేశాలలో మౌలిక వసతులు కల్పించాలి.అనంతరం గడ్డంనాగేపల్లి సిపిఐ నూతన శాఖను 9 మంది సభ్యులతో ఎన్నుకున్నారు. శాఖ కార్యదర్శిగా బొట్టు నాగేంద్ర సహాయ కార్యదర్శి చంటి గంగాధర ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పి.చిన్న నరసింహులు, చంద్రప్ప, రాముడు, ప్రసాదు, లక్ష్మీనారాయణమ్మ, మారుతి, జి గంగాధర, కుళ్లాయప్ప లీలావతి పెద్దక్కయ్య, నాగేంద్ర, సహాయ కార్యదర్శి చాపల రామంజి, సిపిఐ సీనియర్ నాయకులు నాగరాజు చంద్ర పాల్గొన్నారు.

కన్నెపల్లి రోడ్డు బాగు చేయాలని నిరాహారదీక్ష

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: కళ్యాణదుర్గం-కన్నెపల్లి రోడ్డు వేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోందని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్, వ్య.కా.స జిల్లా కార్యదర్శి కేశవరెడ్డి మండిపడ్డారు. కన్నెపల్లి రోడ్డు పనులు చేపట్టాలని కోరుతూ సోమవారం కళ్యాణదుర్గం ఆర్డిఓ కార్యాలయం ఎదుట నాగరాజు నాయక్ అధ్యక్షతన బ్రహ్మదముద్రం సీపీఐ సమితి ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్ష చేపట్టారు. నియోజకవర్గం సహాయ కార్యదర్శి నరసింహులు, పట్టణ కార్యదర్శి ఓంకార్, మండల కార్యదర్శి ఆంజనేయులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు హనుమంతు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కళ్యాణదుర్గం కన్నేపల్లి రోడ్డు వేయకపోవడం వలన దాదాపు పది గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. 2018లో పాత రోడ్డు తొలగించి కంకర పరచి వదిలేయడం ద్వారా చాలామంది వాహనదారులు ప్రమాదానికి గురి అయ్యారని అంగవైకల్యం ఏర్పడిందని గుర్తు చేశారు. నిత్యం గ్రామ ప్రజలు నరకప్రయాణం చేస్తున్నారన్నారు. ఫారెస్ట్ గుండా వెళ్లే రహదారిని నిర్లక్ష్యం చేయడం వల్ల అటవీప్రాంతంలో వన్యమృగాలు దాడులు చేసే ప్రమాదం ఉందన్నారు. ఎమ్మెల్యేగా గెలుపొందాక కళ్యాణదుర్గం నుండి కన్నెపల్లి వరకు రహదారి నిర్మిస్తామని చెప్పిన అమిలినేని సురేంద్రబాబు పట్టించుకున్న పాపనపోలేదని మండిపడ్డారు. తక్షణమే కన్నెపల్లి రోడ్డును త్వరగతిన నిర్మించాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు నాగభూషణ ఈరన్న బుడెన్ తిమ్మ రాయుడు సురేష్ తిప్పేస్వామి పాల్గొన్నారు.

సబ్సిడీ ధరకు యంత్ర పరికరాల పంపిణీ

విశాలాంధ్ర-కూడేరు: ఇప్పేరు రైతు సేవా కేంద్ర పరిధిలోని నాగిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన శివ శంకర్ లక్ష్మీదేవి లకు హెూండా కంపెనీ హెచ్ టి పి స్ప్రేయర్లను అందజేశారు. ఈ స్ప్రేయర్ ఖరీదు రూ.43,350లు కాగా అందులో 50 శాతం ప్రభుత్వం ఇచ్చిందని అధికారులు తెలిపారు. కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి విజయకుమార్, వి.హెచ్. ఏ రాజకుమార్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి

www.visalaandhra.com

కర్నూలు, మంగళవారం 6, మే 2025

కిశోరి వికాసం ద్వారా బాలికల సర్వతోముఖాభివృద్ధి

రాష్ట్ర మంత్రి సవితమ్మ

విశాలాంధ్ర-పెనుకొండ : కిశోరి వికాసం ద్వారా బాలికల సర్వతో ముఖాభివృద్ధికి చర్యలు తీసుకోవాలని మంత్రి సవితమ్మ అన్నారు.పెనుకొండ పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయంలో సోమవారం మంత్రి గర్భిణీలకు పౌష్టికాహారం, చిన్నారులకు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ బాలికలకు ఎదురయ్యే సమస్యలపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం 'కిశోరి వికాసం' పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించిందని, ఈ కార్యక్రమం ద్వారా విద్య, ఆరోగ్యం, నైపుణ్యం, ఎదుగుదల, పోటీతత్వం, వ్యక్తిగత శుభ్రత వంటి అంశాలపై బాలికలకు అవగాహన కల్పించనున్నారని తెలిపారు.. బాల్య వివాహాలు జరగకుండా కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవాలని, ఆడపిల్లలు స్కూల్ డ్రాప్ అవుట్‌లు కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నర్సింగప్ప, తాసిల్దార్ శ్రీధర్ ,మున్సిపల్ కమిషనర్ సతీష్, ఐసిడిఎస్ అధికారి శాంత లక్ష్మి,ఆరోగ్య కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, పాల్గొన్నారు.

మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

ఆంధ్రప్రదేశ్ బి.సి. సంక్షేమ శాఖ మంత్రి సవిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మే 13వ తేదీ పరిటాల శ్రీరాములు డిగ్రీ కాలేజ్, మడకశిర రోడ్, దాదాపు 50 కంపెనీలతో మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నామని, నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సవిత తెలియజేశారు. జాబ్ మేళాలో 50 బహుళ జాతీయ కంపెనీలు పాల్గొనుచున్నాయని, హాజరు అయ్యే నిరుద్యోగ యువతీ,యువకులు విద్యార్హతలు పదవ తరగతి, ఇంటర్, ఐ.టి.ఐ, డిప్లొమా, బి. ఫార్మసీ / ఫార్మసీ, నర్సింగ్ / ఎనీ డిగ్రీ , ఎనీ బి.టెక్, పి.జి, చదివిన వారు 18 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల వయసు కలిగిన అభ్యర్థులు అర్హులని, సెలెక్ట్ అయిన అభ్యర్థులకు నెలకు రూ.10 వేల నుండి 50 వేల వరకు జీతం ఉంటుందని తెలియజేశారు.

3 లక్షల ఎకరాల సాగు భూమి ఎడారిగా మారనుంది

సిపిఐ మండల రైతు సంఘం

విశాలాంధ్ర రామగిరి .. రాప్తాడు నియోజకవర్గం లో బద్దలాపురం ట్రాన్సక్షన్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లం మహాదేవ్ సిపిఐ మండల కార్యదర్శి మెండం బాలరాజు సహాయ కార్యదర్శి మల్లికార్జున సోమవారం హంద్రీనీవకాలువను సందర్శించడమైనది, ఆంధ్రీనివాకు సిమెంట్ ప్లాస్టింగ్ లైనింగ్ వేయడం వల్ల ఈ ప్రాంతమంతా ఎడారిగా మారే అవకాశం ఉంది ఉన్నారు, కాలువకు దిగువ వైపున దాదాపు 20 కిలోమీటర్ల వరకు భూగర్భ జలాలు ఇంకడం వల్ల కాలవ కింద ఉన్న బోర్లు బావులు రీఛార్జ్ అయి దాదాపుగా రాప్తాడు నియోజకవర్గం నందు నూరు గ్రామాలకు మూడు లక్షల ఎకరాలు భూమి సాగు లోకి వచ్చింది ఈ భూములను బీడు భూములుగా చేయడానికి ఈ కూటమి ప్రభుత్వము నిర్ణయం తీసుకుందని కుప్పం నియోజకవర్గానికి నీరు తరలించాలి అంటే ప్రత్యా నమయం మార్గం గండికోట రిజర్వాయర్ నుండి గాలేరు నగరికలో నుండి పంపనూరు బ్రాంచ్ కాలువకు హంద్రీనివకాలువకు ఒక లింకు కాలు ఏర్పాటు చేసి20 టీఎంసీలు నీరును చిత్తూర్ కి ఇచ్చే అవకాశం ఉన్నా కూడా ఈ ప్రాంతాన్ని ఎండగట్టే విధంగా సిమెంట్ లైనింగ్ వేయడం చాలా దారుణమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు బద్దలాపురం రామంజి, బడ మాదన్న, కనగానపల్లి పశు వుల నాగరాజు, వడ్ల గోవిందు, గోల ప్రసాద్, వెంకట్ లక్ష్మి, మామూళ్లపల్లి ఆదినారాయణ, బద్దలాపురం రాజన్న, తదితరులు పాల్గొన్నారు

పద్మభూషణుడు బాలయ్యకు ఘనంగా పౌర సన్మానం

పెద్ద ఎత్తున హాజరైన ఎమ్మెల్యేలు, పురం టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు

విశాలాంధ్ర-హిందూపురం : హిందూపురం శాసనసభ్యులు, సినీ హీరో లెజెండ్ నందమూరి బాలకృష్ణకు కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ అవార్డుతో సత్కరించిన సందర్భంగా సోమవారం హిందూపురం ఎంజీఎం పాఠశాల మైదానంలో ఘనంగా పౌరసత్కార సన్మాన కార్యక్రమం నిర్వహించారు. రహమత్పురం సర్కిల్ నుంచి నందమూరి బాలకృష్ణ తన సతీమణి వసుంధరా దేవిలు గుర్రపు బండిలో ఊరేగింపుగా సభా ప్రాంగణానికి చేరుకొన్నారు. ఈ సందర్భంగా పుర ప్రజలు బాలయ్య దంపతులకు పూల వర్షాన్ని కురిపించారు. సభ ప్రాంగణానికి వచ్చిన బాలయ్యకు మంత్రి సవితమ్మతో పాటు ఎంపీ పార్థసారథి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎమ్మెల్యేలు, ప్రముఖులు సన్మానించారు. అనంతరం మంత్రి సవితమ్మ, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, హిందూపురం ఎంపీ పార్థసారథి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, కదిరి ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, పరిటాల సునీత లు బాలయ్యను రాజకీయంగా, సినిమా రంగానికి హిందూపురం మ్మెల్యేగా చేసిన సేవలను కొనియాడారు. హిందూపురం నియోజకవర్గాన్ని నందమూరి నియోజకవర్గంగా తీర్చిదిద్ది, నందమూరి పురంగ మార్చిన ఘనత బాలకృష్ణ కే దక్కుతుందన్నారు. సినిమా షూటింగ్ లో బిజీగా ఉన్నప్పటికీ నిత్యం నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమం గురించి ఆలోచన చేసే గొప్ప వ్యక్తి బాలకృష్ణ అన్నారు. సినీరంగంలో, రాజకీయ రంగంలో తండ్రి వారసత్వాన్ని కొనసాగిస్తూ, ఎన్నో సేవా కార్యక్రమాలను నందమూరి బాలకృష్ణ చేపట్టారన్నారు. అటు సినీ రంగంలోనూ, ఇటు రాజకీయ రంగంలోనూ ఎంత బిజీగా ఉన్నప్పటికీ తన తల్లి పేరుతో స్థాపించిన బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ఆసుపత్రి చైర్మన్‌గా ఉంటూ, ఎంతోమందికి ప్రాణదాతగా నిలిచారన్నారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి బాలకృష్ణ సీనియర్ డైలాగులతో అదరగొట్టారు. దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన పద్మభూషణ్ అవార్డు బాలయ్యకు రావడం చాలా గర్వంగా ఉందన్నారు. ఇది కేవలం బాలయ్య కు వచ్చిన అవార్డు కాదని ప్రతి ఆంధ్రుడికి దక్కిన గౌరవం అన్నారు. బాలయ్య ఒక శక్తి కాదు ఒక వ్యవస్థ అన్నారు. ఎవరైనా ఒక రంగంలో రాణించాలంటే చాలా కష్టం. అలాంటిది బాలకృష్ణ అటు సినీ రంగంలో, ఇటు రాజకీయ రంగంతో పాటు సేవారంగంలో సైతం రాణిస్తున్నారని కొనియాడారు. బాలకృష్ణ 1974 నుంచి ఇప్పటి వరకు 51 ఒక్క సంవత్సరాల సినీ రంగంలో సాంఘిక, జానపద, పౌరాణిక ఇలా అన్ని రంగాల్లో విలక్షణ నటుడిగా నటించడంతోనే బాలకృష్ణ పద్మభూషణుడు అయ్యాడన్నారు. అనంతరం వేలాదిమంది అభిమానుల నడుమ పద్మభూషణుడు నందమూరి బాలకృష్ణ దంపతులకు హిందూపురం పట్టణం తరపున సీనియర్ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ రావిళ్ళ లక్ష్మి గ్రీన్ పార్క్ నాగరాజు దంపతులు, మాజీ మున్సిపల్ చైర్మన్ అనిల్ కుమార్ దంపతులు, హిందూపురం మున్సిపల్ కౌన్సిలర్లు, అభిమానుల సంఘం నాయకులు, టిడిపి నాయకులు, తెలుగు యువత నాయకులు, జనసేన, బిజెపి నాయకులు జ్ఞాపికలను అందించి ఘనంగా సన్మానించారు. సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు కొల్లకుంట అంజనప్ప, టిడిపి నియోజకవర్గ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు డాక్టర్ సురేంద్ర, వీరయ్య, బాలాజీ హిందూపురం మున్సిపల్ చైర్మన్ డి రమేష్ కుమార్, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ బేవీనహళ్లి ఆనంద్, హిందూపురం వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వత్ నారాయణరెడ్డి, 9వ వార్డ్ కౌన్సిలర్ దుర్గా మంజుల, బిసి సెల్ నాయకులు దుర్గా నవీన్, ఉమ్మడి అనంతపురం జిల్లా ఆర్య వైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి హిందూపురం అసెంబ్లీ కన్వీనర్ ఆదర్శ కుమార్ నల్లపేట, బిజెపి నాయకులు శంకర్, టిడిపి ముస్లిం మైనారిటీ స్టేట్ ప్రెసిడెంట్ బాబా, నాలుగవ వార్డు ఇన్చార్జ్ అశోక్ కుమార్, ప్రజా ప్రతినిధులు, అభిమానులు పాల్గొన్నారు.

నాలుగేళ్ల బాలికపై అసభ్యకర ఫోటోలు తీసిన నిందితుడిపై కేసు నమోదు..

విశాలాంధ్ర-ధర్మవరం : మండల పరిధిలోని గొట్లూరు గ్రామములో చెరువు కట్ట వద్ద గల ఇండ్ల వద్ద నాలుగు సంవత్సరాల ఓ బాలికపై అసభ్యకరమైన ఫోటోలను గుట్ట కింద పల్లి కు చెందిన నరసింహులు తీశాడు. చుట్టుపక్కల తెలిసిన వాళ్ళు బాలిక తల్లిదండ్రులకు సమాచారాన్ని అందించారు. దీంతో తల్లి వరలక్ష్మి రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, రూరల్ పోలీసులు పోక్స్ చట్టం కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం నరసింహులు పరారీలో ఉన్నాడు. త్వరలోనే నర్సిమ్ములను పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.

బ్రాహ్మణ అన్న సంతర్పణం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా పట్టణంలోని బ్రాహ్మణులకు బ్రాహ్మణ అన్నసంతర్పణ కార్యక్రమాన్ని చెన్నకేశవ స్వామి ఆలయంలో నిర్వహిస్తున్నట్లు బ్రాహ్మణ సమారాధనల కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈనెల ఏడవ తేదీ నుండి 11వ తేదీ వరకు ప్రతిరోజు మధ్యాహ్నం అన్న సంతర్పణ ఉంటుందని ఏడవ తేదీన నిర్వహణ.. మారుతి బ్రాహ్మణ సేవా సంఘం వారు, 8వ తేదీన వెన్న ముద్దల వేణుగోపాలస్వామి బ్రాహ్మణ యువజన సంఘం, 9వ తేదీన బ్రాహ్మణ కళ్యాణోత్సవ కమిటీ సభ్యులు, పదవ తేదీన ధర్మవరం టెంపుల్ స్టోర్స్ వారి సహకారంతో, బ్రాహ్మణుల తేరు సమారాధన కమిటీ సభ్యులు, 11వ తేదీన బ్రాహ్మణుల సహకారంతో కమిటీ సభ్యులతో నిర్వహించడం జరుగుతుందన్నారు. దాతలు ధన, వస్తు, రూపేనా విరాళాలు అందజేయాలని కోరారు.

మూడోసారి పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఏకిలా చలపతి ఎంపిక

విశాలాంధ్ర-ధర్మవరం : ధర్మవరం తాలూకా పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా మూడవసారి ఏ జిల్లా చలపతి సంఘం సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. విశ్రాంత ఉద్యోగుల సమావేశ కార్యాలయంలో ఎన్నిక జరిగింది. అనంతరం ఏకిల చలపతి మాట్లాడుతూ సభ్యుల సమస్యల కోసం నిరంతరంగా తన పోరాటం కొనసాగిస్తానని వారు వెల్లడించారు. నూతన కమిటీలో అధ్యక్షుడిగా ఏకిల చలపతి, ప్రధాన కార్యదర్శిగా ఏ. నర్సిరెడ్డి, గౌరవ అధ్యక్షులుగా కే.రామయ్య, కోశాధికారిగా పి. సుధాకర్, ఉపాధ్యక్షులుగా నారప్ప, శ్రీరాములు, శివలింగన్న, కొండయ్య, రామచంద్రప్ప, సహాయ కార్యదర్శులుగా శ్రీనివాసులు, వెంకటస్వామి, రామిరెడ్డి, కుల్లాయప్ప, కేశవయ్య ఉన్నారు.

సూర్య ప్రభ, చంద్రప్రభ వాహనాలలో ఊరేగిన చెన్నకేశవుడు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ ఆలయం వారి బ్రహ్మోత్సవ వేడుకలు రెండవ రోజు ఆలయ ఈవో వెంకటేశులు, అడహక్ కమిటీ చైర్మన్ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయం సూర్యప్రభ వాహనమునకు అర్చకులు కోనేరాచార్యులు, మకరందబాబు, చక్రధర్‌లు విశేష పూజలు నిర్వహించారు.. ఈ సూర్యప్రభ వాహనానికి ఉభయ దాతలుగా బుద్ధికి నారాయణప్ప, బండ్లపల్లి వెంకట జయప్రకాష్‌ల, అంబటి సతీష్, కట్ట భాగ్యమ్మ అండ్ సన్స్, అన్నం లక్ష్మీనారాయణ, నీలయ్య గారి పని కుమార్ కుటుంబ సభ్యులు, నాగ సుబ్బమ్మ అండ్ సన్స్, కోటం కృష్ణమూర్తి కుటుంబ సభ్యులు, సుందరేషన్ వారి కుటుంబ సభ్యులు దాతలుగా వ్యవహరించారు. సాయంత్రం చంద్రప్రభకు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఉభయ దాతలుగా ఆర్.వెంకటేశ్వర ప్రసాద్, గుద్దిటి నారాయణప్ప, సౌందర్యలహరి, సరసా దత్త మూర్తి వ్యవహరించారు.అనంతరం వీరి పేరిటన ప్రత్యేక పూజలు చేసి, వారిని చైర్మన్ ఘనంగా శాలువాతో సత్కరించారు. తదుపరి పట్టణ పురవీధుల గుండా ప్రత్యేకమైన వాహనంలో స్వామివారు ప్రజల దర్శనార్థం ఊరేగించారు. అన్నమయ్య సేవా మండలి అధ్యక్షులు పోరాల్ల పుల్లయ్య వారి శిష్య బృందం ఆలపించిన అన్నమాచార్య సంకీర్తనలు అందరినీ ఆకట్టుకున్నాయి.

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ఏపీపీడీ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ (ఆర్టీసీ) సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని కోరుతూ ఆర్డిఓ మహేష్‌కు, తాసిల్దార్ నటరాజుకు వినతిపత్రాన్ని నాయకులు అందజేశారు. అనంతరం జోనల్ ఉపాధ్యక్షులు శేఖర్, జిల్లా చైర్మన్ ముత్యాలప్ప, రీజినల్ నాయకులు శంకరయ్య ,డిపో కార్యదర్శి మధుసూదన్ మాట్లాడుతూ డ్యూటీలు సక్రమంగా వేయాలని, మహిళా సిబ్బందికి ప్రత్యేక పరిస్థితుల్లో అవసరమైన సెలవులు మంజూరు చేయాలని, రిటైర్డ్ అయిన సిబ్బందికి ఆరోగ్యశ్రీ, వృద్ధాప్య పెన్షన్ అమలు చేయాలని తెలిపారు. పెంచిన భారం తగ్గించాలని, కొత్త బస్సులను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని, వైద్యం మరింత మెరుగుపరచాలని తెలిపారు. సంస్థలో ఖాళీలను ప్రమోషన్లు వెంటనే అమలు చేయాలని తెలిపారు. డిపో కోశాధికారి వైవిఆర్ రెడ్డి, రాయుడు, హరికృష్ణ, మంజునాథ్, ప్రసాద్, నరసింహులు, పాల్గొన్నారు.

అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-ధర్మవరం: ఉపాధ్యాయ అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలని ధర్మవరం పాత తాలూకా కేంద్రంలో జోనల్ బాధ్యులు బలరాముడు అధ్యక్షతన ఒకరోజు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర నాయకులు బికే ముత్యాలప్ప మాట్లాడుతూ పిఆర్సి కమిటీని వెంటనే వేయాలని 30 శాతం ఐర్ ప్రకటించాలని సిపిఎస్ ను రద్దు చేయాలని, పెండింగ్లో ఉన్న డి ఎ లను మంజూరు చేయాలని తెలిపారు. ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 117 రద్దు చేయాలని, ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తుంటే ఆ జీవో ను రద్దు చేయకుండా గతంలో ఆరు రకాల ఉన్న పాఠశాలను ఇప్పుడు మరీ 9 రకాల పాఠశాలలుగా మారుస్తూ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నదని నిరసన వ్యక్తం చేశారు. జిల్లా ఉపాధ్యక్షుడు సానే రవీంద్ర రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను ప్రయోగశాలలుగా మారుస్తూ అనేక అసంబద్ధ విధానాలతో మొత్తానికి ప్రభుత్వ పాఠశాలలనే మూసివేసే ప్రయత్నం చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బదిలీలలో అందరికీ సమన్యాయం చేయాలన్నారు. తహసిల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం జోన్ పరిధిలోని వివిధ మండల అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శులు ఈశ్వరయ్య, శివానంద, శ్రీనివాసులు, జగదీష్, బాలయ్య, నరసింహులు, హరిప్రసాద్, గోపాల్, పాల్గొన్నారు.

తెలుగు, ఆంగ్లం గ్రామర్లపై అవగాహన

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ నగర్‌లో గల ప్రధాన పౌర శాఖ గ్రంథాలయంలో ఏడవ రోజు ఇంగ్లీష్ గ్రామర్ , తెలుగు వ్యాకరణలపై శిక్షణ ఇచ్చామని గ్రంథాలయ అధికారిని అంజలి సౌభాగ్యవతి తెలిపారు. టీచర్ వెన్నెల ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ చదువుతోపాటు ఆంగ్లంలో గ్రామరు, తెలుగులో వ్యాకరణం ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.

ఆహార సంబంధ వ్యాపారులకు ఫుడ్ సేఫ్టీ శిక్షణా సర్టిఫికేట్ తప్పనిసరి

విశాలాంధ్ర-కదిరి: పట్టణంలోని ప్రతి ఆహార సంబంధ వ్యాపారస్తులు ఫుడ్ సేఫ్టీ శిక్షణా సర్టిఫికేట్ తప్పనిసరిగా ఉండాలని ఫోస్టాక్ ట్రైనర్ యశోదాదేవి తెలిపారు. సోమవారం బాలికల పాఠశాలలో హొటల్స్, రెస్టారెంట్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్, టిఫన్, టీ దుకాణ దారులతో సమావేశమై మాట్లాడుతూ కాయ్ వంజి బాబా గ్రామీణ్ వికాస్ మండల్ (కేవీజీవీఎం) ఫుడ్ సేఫ్టీ పాన్ ఇండియా ట్రైనింగ్ పార్టనర్ ఆధ్వర్యంలో ఫుడ్ సేఫ్టీ శిక్షణ ను జాతీయ ఆహార భద్రత సంస్థ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఎవ్వాపారస్తుడు ఏ విధంగా ఉండాలి,ఏమి పాటించాలి, ఏమి చేయాలి అనే విషయాలతో పాటు ఫుడ్ హ్యాండలర్స్ ఎలాంటి ఆహార జాగ్రత్తలు తీసుకోవాలి, కల్తీని ఎలా అరికట్టాలి, వ్యక్తిగతంగా పరిశుభ్రత పాటించాలని తెలిపారు .2011 లైసెనింగ్ అండ్ రిజిస్ట్రేషన్ ఆఫ్ ఫుడ్ బిజినెస్ షెడ్యూల్-4లో భాగంగా ప్రతీ వ్యాపారస్తుడు తప్పకుండ ఫుడ్ లైసెన్స్, ఫాస్టాక్ సర్టిఫికెట్, ట్రేడ్ లైసెన్స్, మెడికల్ సర్టిఫికెట్ కచ్చితంగా కలిగి వుండాలన్నారు. ఈ కార్యక్రమంలో సింధు, మోహన్ బాబు ఫాస్టాక్ జిల్లా టీం హెడ్ ఆశాబి పాల్గొన్నారు.

బైక్‌ను ఢీకొన్న కారు ..ఇద్దరికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-బత్తలపల్లి: మండల పరిధిలోని ఎర్రాయిపల్లి గ్రామ సమీపంలోని జాతీయ రహదారిపై సోమవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బత్తలపల్లి నుండి ఎర్రాయిపల్లి మీదుగా చియ్యేడు గ్రామానికి వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని ఎర్రాయిపల్లి మలుపు వద్ద అనంతపురం నుండి వస్తున్న కారు ఢీకొట్టింది. చియ్యేడు గ్రామానికి చెందిన రఘునాథరెడ్డి, కృష్ణారెడ్డి అనే ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. ఏఎస్ఐ సోమశేఖర్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడిన వారిని తన పోలీసు వాహనంలో బత్తలపల్లిలోని ఆర్డీటీ ఆసుపత్రికి తరలించి వైద్యం చేయించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

In the Court of Senior Civil Judge
Dharmavaram
I.P.NO.2/2025

G.V.N. Prasad - **Petioner**

AND

1) G Nagabhushana
2) Tarinikanti Jaya lakshmi -**Respondents**

ప్రతివాదులకు నోటీసులు

G. Nagabhushana - **Respondent No.1**
S/o G.Ramanna
R/at D.No.24/283-2, Siddaia Gutta,
Dharmavaram (Village and Mandal)
Sri Sathya Sai Dist, A.P.

పిటీషనర్ దాఖలు చేసిన పై నంబరు కేసులో 1వ రెస్పాండెంట్ అయిన మీ హాజరు నిమిత్తం 09.05.2025వ తేదీ ఉదయం 10.30 గంటలకు వాయిదా వేసినారు.. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైనా ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

కోర్టు ఉత్తర్వుల మేరకు

వాయిదా తేదీ 09.05.2025

ఇట్లు
సి.రామకృష్ణారెడ్డి, అడ్వకేట్
ధర్మవరం

వడ్డెర్ల భూములను స్వాహా చేసిన వ్యాపారిపై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర-పెనుకొండ: రొద్దం మండలం కొత్తూరు గ్రామానికి చెందిన వడ్డెర్లు, కురబలు ఎస్సీలు, ఇతర కులస్తులు 40 సంవత్సరాల క్రితం ఇదే గ్రామానికి చెందిన బ్రాహ్మణులు పద్మనాభవ రావు వారసులతో భూములు కొనుగోలు చేసి అగ్రిమెంట్ ఖరారు చేసుకుని అందులో బోర్లు వేసుకొని మల్బరీ పంటలు సాగు చేసుకుంటున్నారు, సదరు భూములపై బ్రహ్మానంద రెడ్డి అనే రియల్ ఎస్టేట్ వ్యాపారి అక్రమ రిజిస్ట్రేషన్లు చేసుకొని వడ్డెర బీసీ ఎస్సీ కులస్తులు అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని పద్మనాభ రావు కుమారులు కృష్ణారావుతో చేతుల కలుపుకుని అక్రమంగా వేరేచోట రిజిస్ట్రేషన్ చేసుకుని వారిని భయ భ్రాంతులకు గురి చేస్తున్నారని బాధితులు పేర్కొన్నారు. రొద్దం పోలీస్ స్టేషన్లోనూ ,రెవెన్యూ ఆఫీసుల్లోనూ, వారి మామ మాజీ విఆర్ఓ సిద్ధారెడ్డి, చెప్పినట్లు అధికారులు విని, భూములను బ్రహ్మానంద రెడ్డికి అనుకూలం ఉన్న కృష్ణారావు వ్యక్తులకు వన్ బీ లు చేయించి ఇతర చోట్ల రిజిస్ట్రేషన్లు చేసుకుంటున్నారు, కోర్టులోనూ సదరు బీసీ ఎస్సీ వడ్డర్లకు న్యాయం దక్కకుండా వారిని అడ్డం పెట్టుకొని వడ్డెర్లపై దౌర్జన్యానికి పాల్పడుతూ వచ్చిన వారిని గాయపరుస్తూ న్యాయం దక్కకుండా చేస్తున్నారు

ఈ విషయంపై సత్యసాయి జిల్లా వడ్డెర సంఘం నాయకులు దృష్టికి రావడంతో వారు సదరు భూములు పరిశీలించి వారికి భరోసా కల్పించారు. సంఘం తరపున అవసరమైతే ఉద్యమాన్ని చేసి అయిన న్యాయం చేస్తామని శ్రీ సత్యసాయి జిల్లా వడ్డెర సంఘం నాయకులు వేముల గోవిందరాజులు, వడ్డే శ్రీనివాసులు, కొండపల్లి శ్రీరాములు, నాగప్ప, చంద్ర, పల్లవరాజు రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు,

అవినీతి ఆరోపణలపై చర్చకు సిద్ధం కండి..

బిజెపి నాయకుడు డోల రాజారెడ్డి సవాల్

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని వైసీపీ నాయకులు, కౌన్సిలర్లు మంత్రి సత్య కుమార్ యాదవ్‌పై హరీష్ బాబుపై చేసిన ఆరోపణలపై బిజెపి నాయకులు డోలా రాజారెడ్డి, జింక చంద్రశేఖర్, సాకే ఓబులేష్, గొట్లూరు చంద్రతో పాటు మరో 20 మంది నాయకులు మండిపడ్డారు. ఎన్డీఏ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చేసిన అవినీతి కార్యకలాపాలకు గురించి తెలియజేస్తూ, ఎవరు నిజాయితీపరులు? ఎవరు కారు? అన్న విషయాలు ప్రజలకు తెలుసునని తెలిపారు. వాస్తవాలు లేకుండా కేవలం రాజకీయ లబ్ధి కోసం నిందలు మోపడం సరికాదని హితవు పలికారు. అవినీతి కార్యకలాపాలపై తాము చర్యకు సిద్ధమని, ఈనెల 10వ తేదీన జరిగే చెన్నకేశవ స్వామి రథోత్సవం దగ్గరకు ప్రమాణానికి వైసీపీ నాయకులు సిద్ధంగా ఉన్నారా అని వారు సవాల్ విసిరారు. అక్కడే నిజాలను చర్చిద్దామని ఎవరు అవినీతిపరులో? ఎవరు అభివృద్ధికి అడ్డుకాలు వేస్తున్నారు? అనేది ప్రజలే చెబుతారని తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వం 9 నెలల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని, ఆ అభివృద్ధిని ఓర్వలేకనే వైసీపీ నాయకులు నిందలు వేయడం సరైన పద్ధతి కాదని, అభివృద్ధికి సహకరించాలని వారు హితవు పలికారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి గుడ్ మార్నింగ్ పేరిటన, ప్రజలకు ఏమి చేశాడో? ప్రజలకు, మోసపోయిన వ్యక్తులకు తెలుసునని, రాజకీయాలకు అతీతంగా ధర్మవరం ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్ విశేష కృషి చేస్తున్నారని, అటు కేంద్రం, ఇటు రాష్ట్రంలో మన నియోజకవర్గానికి గల నిధులను తేవడంలో ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు.

సోమందేపల్లి మండలానికి తహసీల్దార్‌ను నియమించాలి

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ సబ్ కలెక్టర్ కార్యాలయంలో సిపిఐ, వ్యవసాయ కార్మిక సంఘం, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో డిప్యూటీ తాసిల్దార్ గిరికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సోమందేపల్లి మండలంలో గత రెగ్యులర్ తాహసీల్దార్ లేక ప్రజలు, రైతులు, విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్నారు రైతులకు సంబంధించిన భూములు సమస్య పరిష్కారం కోసం, ఎస్సీ ,ఎస్టీ సబ్సిడీ రుణాలకు సంబంధించిన కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం తిరుగుతున్నారన్నారు. తాహి సిల్దార్ వెంటనే నియమించాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాలస్వామి, ఏఐటీయూసీ జిల్లా నాయకులు రమేష్, సిపిఐ నాయకులు రాజగోపాల్, షీలా నారాయ ణస్వామి, శ్రీకాంత్, గంగరాజు, మహిళా సంఘం జిల్లా నాయకురాలు అంజనమ్మ, నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినిని అభినందించిన ప్రిన్సిపాల్ అమీనా బేగం

విశాలాంధ్ర రామగిరి .. మండలంలోని నసనకోట మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల విద్యార్థులు ఇటీవల పదవ తరగతి ఉత్తీర్ణతలో అత్యంత ప్రతిభ చూపారు. అలాగే ఆ పాఠశాలకు చెందిన కే అమృత అనే విద్యార్థిని చిన్మయి చారిటబుల్ ట్రస్ట్ వారు నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో మొదటి స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా సోమవారం ట్రస్ట్ వారు విద్యార్థినికి రూ.పదివేలను ప్రైజ్ మనీని అందజేస శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాలకు కీర్తిని సాధించిన అమృతను ప్రిన్సిపాల్ అమీనావేగం అభినందించారు.

క్రీడలతోనే మానసిక ఉల్లాసం

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల పట్టణానికి చెందిన జ్వాలా పెయింట్స్ యజమాని ప్రతాప్ ఆధ్వర్యంలో సోమవారం గోరంట్ల జిల్లా పరిషత్ బాలురు ఉన్నత పాఠశాల ఆవరణంలో జ్వాలా ఫ్రెండ్స్ క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమం నిర్వహించారు, ముఖ్య అతిథులు తెలుగుదేశం పార్టీ మండల యువ నాయకులు, నిత్యశ్రీ జ్యువెలర్స్ యజమాని నిమ్మల శ్రీధర్, పచ్చా అశోక్, విద్యా కమిటీ చైర్మన్ నరసింహులు, మాజీ వార్డ్ మెంబర్ పసుపులేటి శ్రీనివాసులు హాజరై క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు, అనంతరం క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొంటున్న రెండుటీంలకు శుభాకాంక్షలు తెలియజేశారు, కార్యక్రమంలో జ్వాలా పెయింట్స్ ప్రతాప్ వారి మిత్ర బృందం పాల్గొన్నారు.

ఏడేళ్ల బాలుడు అదృశ్యం

విశాలాంధ్ర-నంబులపూలకుంట: మండల పరిధిలోని దాసరి వాండ్లపల్లి గ్రామానికి చెందిన కొమ్మరి నారాయణ కుమారుడు అఖిల్ (7) సోమవారం ఉదయం 9 గంటలకు స్నేహితులతో ఆడుకుంటూ కనపడకుండా పోయినట్లు ఫిర్యాదు అందినట్లు ఎస్సై వలి బాషా తెలిపారు. కాషాయ వస్త్రాలు ధరించి, బిక్షాటన చేసే వారిపై తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేశారని, చుట్టుప్రక్కల పోలీస్‌స్టేషన్లకు సమాచారమిచ్చామని,కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కాంగ్రెస్ మండల అధ్యక్షుల నియామకం

విశాలాంధ్ర-పుట్టపర్తి : పుట్టపర్తి నియోజకవర్గంలోని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పార్టీ అధిష్టానం నియమించిందని ఆ పార్టీ ఇంచార్జ్ దాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల జిల్లా అధ్యక్షుడు ఎండి ఇనయత్తుల్లా ఈ నియామకాలను ఆమోదించారన్నారు. ఈ ఉత్తర్వుల మేరకు నియోజకవర్గంలోని అమడగూరు మండలం అధ్యక్షులుగా పెద్దిరెడ్డి నరేందర్ రెడ్డి, ఓడిసి అధ్యక్షులుగా వి.సురేష్ కుమార్, నల్లమాడ పటాన్ గౌస్ బాషా, బుక్కపట్నం ఎర్రం శెట్టి రవికుమార్, కొత్తచెరువు సాకే మోహన్, పుట్టపర్తి పట్టణ అధ్యక్షులుగా చంద్రకాంత్ రెడ్డి, గ్రామీణ అధ్యక్షుడు పోతుల రాజు గంగాధరంను ఎంపిక చేశామన్నారు.

విద్యార్థినికి ఆర్థికసాయం

విశాలాంధ్ర-బత్తలపల్లి: మండల కేంద్రంలోని మారుతీ నగర్‌కు చెందిన రమ్య అనే ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థిని వెన్నెముక సమస్యతో బాధపడుతోంది. పేద కుటుంబం కావడంతో బత్తలపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు తాళ్లూరి సతీష్, రంగనాయుడు స్పందించారు. వైద్యం చేయించుకోవడానికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. రమ్య కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

అసంఘటిత ఉద్యోగులకు న్యాయపరమైన అవగాహన అవసరం

విశాలాంధ్ర-పుట్టపర్తి : అసంఘటిత ఉద్యోగులకు న్యాయపరమైన అవగాహన అవసరమని, వారి హక్కును తెలుసుకోవాలని పుట్టపర్తి మండల న్యాయ సేవ కమిటీ చైర్మన్ జూనియర్ సివిల్ జడ్జ్ ముజీబ్ పసపాల సయ్యద్ తెలిపారు. సోమవారం జడ్జి ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న అసంకటిత (అవుట్సోర్సింగ్) ఉద్యోగులకు సిబ్బందికి న్యాయపదమైన అవగాహన కల్పించి సందేహ నివృత్తి చేశారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేతనం చట్ట ప్రకారం 26 వేలు ఇవ్వాల్సి ఉందన్నారు. యాజమాన్యాలు కూడా చట్టపరమైన హక్కులను ఉద్యోగులకు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. పట్టణ సీఐ సునీత, అవుట్‌సోర్సింగ్ సిబ్బంది, సూపర్వైజర్లు హరిత, ఉషారాణి, గ్యారేజ్ ఇంచార్జ్ విజయానంద్, డిపో మేనేజర్ ఇనయతుల్లా పాల్గొన్నారు.

రాళ్లపల్లి పశువుల ఆసుపత్రికి

దిక్కెవరు..?

- రోగాలతో పిట్టల్లా రాలుతున్న గొర్రెలు, మేకలు, పశువులు
- అందుబాటులో లేని వైద్య సిబ్బంది
- డబ్బే ధ్యేయంగా పని చేస్తున్న గోపాల మిత్రలు

విశాలాంధ్ర-గుడిబండ: మండల పరిధిలోని రాళ్లపల్లి పశువైద్యలలో సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా వందలాది గొర్రెలు మేకలు పశువులు వివిధ రోగాల బారిన పడి మృత్యువాత పడుతున్నాయి ఈ ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో పశు వైద్య సిబ్బంది లేకపోవడంతో పాటు ఉన్న సిబ్బంది తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో రోగాల బారిన పడిన గొర్రెలు మేకలు, పశువులకు సకాలంలో సరైన వైద్య సేవలు అందించకపోవడంతో అకాలంగా మృతి చెందుతున్నాయి విధిలేని పరిస్థితిలో రైతులు మడకశిర హిందూపురం పావగడ శిర మధుగిరి తదితర ప్రాంతాల్లోని ప్రైవేట్ మెడికల్ షాపుల్లో లక్షలాది రూపాయలు వెచ్చించి మందులను తెచ్చి వాడుతున్న రైతులకు సరైన అవగాహన లేకపోవడంతో ఆ మూగజీవాలు మృత్యువాత పడుతున్నాయి రాళ్లపల్లి గ్రామానికి చెందిన రంగస్వామి అనే దళిత రైతు మహిళా సంఘాల్లో తన భార్య పేరిట రుణాలు తీసుకుని 30 మేకలు కొనుగోలు చేయగా ఒక వారంలోని 12మేకలు మృతి చెందడంతో దాదాపు 60000 దాకా నష్టపోయినట్లు కన్నీటి పర్యంతమయ్యాడు.దీంతోపాటు శంకరగల్లు రాళ్లపల్లి, ఎన్ ఆర్ రొప్పం, మైనగానిపల్లి, మదిగుబ్బ, కల్లురొప్పం, జమ్మల బండ జె.గొల్లటి బూదిపల్లి బి.పి.తాండ, రామయ్య హట్టి కేడి పాల్యం జవనదుకు తదితర గ్రామాలు ఇప్పటికే ఒక నెల రోజుల లోపే దాదాపుగా నాలుగు వేలకు పైగా గొర్రెలు మేకలు పశువులు వివిధ రోగాల బారిన పడి మృతి చెందడంతో లక్షలాది రూపాయలు నష్టపోయామని పలు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ ప్రాంతంలో ఎక్కువ శాతం ప్రజలు రైతులు మేకలు, గొర్రెలు పశువులు ప్రధాన జీవనాధారంగా జీవనం కొనసాగిస్తున్నారు ఇంత జరుగుతున్న రాళ్లపల్లి పశువుల ఆసుపత్రి సిబ్బంది ఏమాత్రం పట్టించుకోకుండా చాలా నిర్లక్ష్యంగా నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. గతంలో కూడా ఈ ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యానికి నిరసనగా రెండు మూడుసార్లు ఆసుపత్రి ఎదుట రైతులు ప్రజలు పెద్ద ఎత్తున ధర్నా ఆందోళన చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి.ఇదిలా ఉండగా ఈ ఆస్పత్రులు పనిచేస్తున్న గోపాల మిత్రులు ప్రతిరోజు మేకలు గొర్రెలు,పశువులు మృతి చెందుతున్న ఏమాత్రం పట్టించుకోకుండా కేవలం అక్రమంగా డబ్బు సంపాదినే ధ్యేయంగా పనిచేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు ప్రజల అవసరాన్ని అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని తూతూ మంత్రంగా గొర్రెలకు మేకలకు పశువులకు వైద్య చికిత్స చేస్తూ ఒక్కొక్కరు రోజుకు మూడు నుండి 5000 వరకు అక్రమంగా సంపాదిస్తున్నారని సరియైన వైద్య సేవలు మాత్రం అందించరని డబ్బులు మాత్రం ముక్కు పిండి వసూలు చేస్తున్నారని ఇదేమని అడిగితే మీకు దిక్కున చోటు చెప్పకుండానే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గోపాల మిత్రులు రాళ్లపల్లి పశువుల ఆసుపత్రికి ప్రభుత్వం సరఫరా చేసే మందులను తాము సొంతంగా వాడుకొని అక్రమంగా లక్షలాది రూపాయలు సంపాదించుకుంటున్నారని వీరి అవినీతి అక్రమాలను అడిగే నాథుడే లేదని ఎవరైనా గొర్రెలు మేకలు పశువులు రోగాలు బారిన పడి మృతి చెందితే ఆ సమయంలో గోపాలమిత్రలను ప్రశ్నిస్తే వారిపట్ల కక్ష సాధింపుకు పాల్పరుకుతున్నారని, దీంతో రైతులు ప్రజలు వారిని ప్రశ్నించడానికి వెనుకడుగు వేస్తున్నారని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ ఉన్నత అధికారులు వెంటనే స్పందించి రాళ్లపల్లిలోని పశువుల ఆసుపత్రిలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఆసుపత్రి సిబ్బంది గోపాలమిత్ర వాలంటీర్లపై కఠినమైన చర్యలు తీసుకొని రైతులను కాపాడాలని వారు కోరుతున్నారు.

ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం వద్దు

విశాలాంధ్ర-పుట్టపర్తి : ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం చేయవద్దని జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లో జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రీవెన్స్ లో 236 అర్జీలు ప్రజల నుంచి స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జెసి తో పాటు డిఆర్ఓ విజయ సారథి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి, పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ, ఫిర్యాదు దారుల విద్యార్థులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో స్వయంగా వెళ్లి పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి నిర్దేశిత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. క్రింది స్థాయి అధికారులను పంపకుండా ఆయా శాఖల జిల్లా అధికారులే స్వయంగా పరిశీలించాలన్నారు. మీ పరిధిలో పరిష్కరించలేని సమస్యలను తమ దృష్టికి తేవాలన్నారు. మళ్లీ మళ్లీ కలెక్టరేట్ కు సమస్యలపై ఎప్పటికప్పుడు పరిష్కరిస్తే ప్రజలు సంతృప్తి చెంది తిరిగి రారన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ పిడి నరసయ్య, పరిశ్రమ శాఖ జీఎం నాగరాజు, సిపిఓ విజయకుమార్, ఏపీఎంఐపి పిడి సుదర్శన్, ఎల్ జి ఎం రమణ కుమార్, ల్యాండ్ సర్వే ఏడి విజయశాంతి బాయి, ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్, గిరిజన సంక్షేమ శాఖ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

హంద్రీనీవా కాలువ వెడల్పు పనులు పరిశీలించిన మంత్రి

విశాలాంధ్ర-ఉరవకొండ: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన నేపథ్యంలో ఉరవకొండ పట్టణం మరియు చిన్నముష్టూరు గ్రామం పరిధిలోనున్న హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ వెడల్పు పనులను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తో కలిసి పరిశీలించిన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పనులను వేగవంతంగా చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, హెచ్ఎన్ఎస్ఎస్ సిఈ నాగరాజు, ఎస్ఈ రాజా స్వరూప్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

వైసీపీ విద్యార్థి విభాగం నియోజకవర్గం అధ్యక్షులుగా సాకే పురుషోత్తం

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షులుగా ఉరవకొండ పట్టణానికి చెందిన సాకే. పురుషోత్తం నియమితులయ్యారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన ఉరవకొండ లో విలేకరులతో మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ అవకాశం కల్పించినందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి పార్టీ ఉరవకొండ నియోజకవర్గం సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డికి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి కి యువ నాయకులు వై ప్రణయ్ రెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. నాకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని పేద విద్యార్థుల కోసం పార్టీ కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

వడ్డెరలకు న్యాయం జరిగేంత వరకు పోరాడుదాం

విశాలాంధ్ర-రొద్దం: సత్యసాయి జిల్లా రొద్దం మండలం కొత్తూరు గ్రామానికి చెందిన వడ్డెర కులస్తులు 40 సంవత్సరాల కిందటఅదే గ్రామానికి చెందిన బ్రాహ్మణులతో భూములు కొనుగోలు చేసి అగ్రిమెంట్ చేసుకుని సాగు చేసుకుంటున్నారు. ఆ భూములపై బ్రహ్మానంద రెడ్డి వడ్డెర కులస్తుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని బ్రాహ్మణులు ఆశ చూపి అక్రమ రిజిస్టర్ చేసుకున్నారు. పోలీస్ స్టేషన్లో రెవెన్యూ కార్యాలయంలో కోర్టులోను సదరు వడ్డెందుకు న్యాయం దక్కకుండా ఇబ్బందులు గురి చేస్తున్నారు. సత్య జిల్లా వడ్డాణ సంఘం నాయకుల దృష్టి తీసుకు వెళ్లడంతో వారు గ్రామానికి వెళ్లి ప్రధానులు భూములను పరిశీలించి వారి భరోసా కల్పించడంతోపాటు అవసరమైతే ఉద్యమాన్ని చేపట్టి వారికి న్యాయం చేస్తామని వడ్డెర జిల్లా సంఘం నాయకులు వేముల గోవిందరాజులు, వడ్డే శ్రీనివాసులు, కొండపల్లి శ్రీరాములు, నాగప్ప, చంద్ర, పల్లవ రాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయం ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-రొద్దం: స్థానిక ఎం కొత్తపల్లి సచివాలయం సోమవారం రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రిసవితమ్మ ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఆమె సిబ్బందితో విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సచివాలయ ఉద్యోగుల పనితీరుపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా పనిచేయాలని ఆదేశాలు ఇచ్చారు.

పశువుల నీటి తొట్టె ప్రారంభం

విశాలాంధ-సోమందేపల్లి: మండల పరిధిలోని పందిపర్తి పంచాయతీలో పశువుల దాహార్తి తీర్చే నీటి తొట్టెను నిర్మించి సోమవారం ప్రారంభించడం జరిగిందని స్థానిక నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో పశువులకు నీరు తాగడానికి ఇబ్బందిగా ఉండటంతో ఈ విషయాన్ని మంత్రి సవిత దృష్టికి తీసుకువెళ్లగా ఆమె ఆదేశాలతో నీటి తొట్టి నిర్మాణం ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు. రైతులు అందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శ్రీనివాసరెడ్డి మరియు అధ్యక్షుడు శ్రీనివాసులు, జనసేన నాయకులు రహంతుల్లా, ఫీల్డ్ అసిస్టెంట్ గంగాధర్, బూత్ కన్వీనర్ శాంత రాజు, యానిమేటర్ వెంకటేశులు, 3వ వార్డ్ మెంబర్ సోమనాథ్, సీనియర్ నాయకులు నిడిమామిడి విద్యా కమిటీ చైర్మెన్ జయరాం, వార్డ్ మెంబర్ తిప్పన్న , మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి మంత్రి భూమి పూజ

విశాలాంధ్ర-పెనుకొండ : సోమందేపల్లి మండలం నడింపల్లి గ్రామం నందు జలజీవన్ మిషన్ పథకంలో భాగంగ 40,000 వేల లీటర్ల సామర్థ్యం 30 లక్షల రూపాయల నిధులతో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం కు భూమిపూజ చేసిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖామంత్రి సవితమ్మ ,ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఐదుగురు జూదరులు అరెస్టు

విశాలాంధ్ర - అగళి : మండల పరిధిలోని మధూడి గ్రామ శివారులో జూదం ఆడుతున్న ఐదుగురి ని అరెస్టు చేసి వారి నుంచి 1600 నగదు స్వాధీనం చేసుకొనట్లు ఎస్ ఐ వీరేష్ తెలిపారు. జూదం ఆడుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు సోమవారం సాయంత్రం సాయంత్రం 4గంటల సమయంలో మధుడి గ్రామం శివారులోని జూద మాడు తుండగా ఐదు మందిని పట్టుకొని వారి నుండి 1600రూపాయలతోపాటు 52 పేక ముక్కలను స్వాధీనం చేసికొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వీరేష్ తెలిపారు.

మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో రెవెన్యూ అధికారులు సోమవారం ఉచితంగా మజ్జిగ పంపిణీ చేపట్టారు. ఈ సంద ర్భంగా తహసీల్దార్ మునివేలు మాట్లా డుతూ.. ప్రస్తుతం ఎండలు మండుతు న్నాయని, ప్రతి సోమవారం రెవెన్యూ కార్యాలయానికి వివిధ సమస్యలపై వచ్చే ప్రజలకు కాసింత ఉపశమనం కల్పించేందుకు ఈ మజ్జిగ పంపిణీ చేపట్టామని తెలిపారు . వేసవికాలం పూర్తయ్యే వరకు ప్రతి సోమవారం రెవెన్యూ కార్యాలయానికి వచ్చే ప్రజలకు మజ్జిగ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగల్ విండో మాజీ అధ్యక్షుడు కొత్తపల్లి మల్లికార్జున ,మాజీ జెడ్పిటిసి జగన్నాథ్ రెడ్డి , సర్పంచ్ పరమేశ్వర, వీఆర్వో సుజాత ,స్టోర్ డీలర్ సంఘ అధ్యక్షులు పయ్యావుల మోహన్, పయ్యావుల నాగరాజు, కాసిం, తిప్పేస్వామి,తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు ఎస్సైగా లక్ష్మణరావు

విశాలాంధ్ర-ఆత్మకూరు: ఆత్మకూర్ పోలీస్ స్టేషన్కి నూతన ఎస్సైగా లక్ష్మణరావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన లక్ష్మీనారాయణ బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో లక్ష్మణరావు బాధ్యతలు స్వీకరించారు.

బీసీల పేరుతో దోపిడి

విశాలాంధ్ర-పెనుకొండ:బీసీల పేరుతో దోచుకునేందుకు, ప్రభుత్వం స్కీములను పెడుతుందని, వాల్మీకి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోగాకు రామచంద్ర అన్నారు. సోమవారం అమ్మవారి పల్లిలోని తన నివాసంలో, వాల్మీకి సాధికారత సమితి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇటీవల కూటమి ప్రభుత్వం, మహిళలకు కుట్టు మిషన్ల పేరుతో ట్రైనింగ్ మరియు కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం లక్ష మందికి కుట్టు మిషన్లను శిక్షణ ఇచ్చి, మిషన్లను పంపిణీ చేసేందుకు శ్రీకారం చుట్టింది. అయితే రాష్ట్రవ్యాప్తంగా లక్ష మంది మహిళలకు శిక్షణ ఇచ్చే సమయంలో, స్టైఫండ్ క్రింద ఒక్కో మహిళకు 3000 వేల రూపాయలు గాను. ఒక్కొక్క కుట్టు మిషన్ ధర రూ.4300 అనుకుంటే. ఒక్కొక్క మహిళకు చెల్లించేది మొత్తం రూ.7300 మాత్రమే, ఒక్కొక్క లబ్ధిదారునికి ప్రభుత్వం కేటాయించింది 23000 వేల రూపాయలు. అంటే ఒక్కొక్క లబ్ధిదారుని మీద 16,700 ప్రభుత్వ పెద్దలు దోచుకొనేందుకు సిద్ధం అయ్యారు. 7300 రూపాయలతో ,దాదాపుగా 73 కోట్ల రూపాయలు అవుతుంది, మరి మిగిలిన మొత్తం దెనికి ఖర్చు చేస్తారని అని ప్రశ్నించారు. 230 కోట్ల రూపాయలను ప్రభుత్వం కుట్టు మిషన్లకు బడ్జెట్ కేటాయిస్తే, అందుకు అయ్యే ఖర్చు అయ్యే ఖర్చు కేవలం 73 కోట్ల రూపాయలు మాత్రమే అని , మిగిలిన 167 కోట్ల రూపాయలు దేనికి ఖర్చు చేస్తారని ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. కేవలం ప్రజాధనాన్ని దోచుకొనేందుకే, టిడిపి పెద్దలకు చెందిన బినామీ కంపెనీల పేర్లతో టెండర్లను పిలిచి. బహిరంగంగానే ప్రజాధనాన్ని దోచుకుంటుందని అన్నారు. శిక్షణ సమయంలో మహిళలకు కుట్టు శిక్షణకు ఉపయోగపడే పరికరాలు. ధారం ,కత్తెర, టేపు, వంటి పరికరాలు ప్రభుత్వం, కాంట్రాక్టర్లు అందించకపోగా. కొన్నిచోట్ల కనీస వసతులు తాగేందుకు నీరు, బాత్రూం సౌకర్యం కూడా ఏర్పాటు చేయలేదన్నారు. వారంలో ఆరు రోజులు పని దినాలు అయితే, ఉదయం ఉదయం 4 గంటలు, మధ్యాహ్నం నాలుగు గంటలు పాటు శిక్షణ ఇవ్వాలి. కేవలం ఉదయం పూట మాత్రమే రెండు,మూడు గంటలసేపు తూతూ మంత్రంగా శిక్షణ ఇచ్చి, మధ్యాహ్నం మరో బ్యాచ్కు శిక్షణ ఇచ్చే పనులను కాంట్రాక్టర్లు చేస్తున్నారు. అనుభవం కలిగిన పాన్ ఇండియా కంపెనీలను తిరస్కరించి, కేవలం బినామీ కంపెనీలకు ప్రాధాన్యతను ఇచ్చి కాంట్రాక్ట్ పనులను కట్టబెట్టడంలో కూటమి ప్రభుత్వానికి పెట్టింది పేరు అని అన్నారు. సంబంధిత మంత్రి కను సన్నల్లోనే కుట్టు మిషన్ల వ్యవహారం నడుస్తుందని, బీసీల పేరుతో దోచు కొనేందుకు మంత్రులు ప్రభుత్వ పెద్దలు సిద్ధమయ్యారని అన్నారు. పథకాల పేరుతో ప్రజాధనాన్ని దోచుకోనేందుకు సిద్ధమైన ప్రభుత్వాలపై, వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో పోరాటాలు చేస్తామని. ప్రభుత్వాలు చేస్తున్న దోపిడీలను ఎండ గడతామని, వాల్మీకి సాధికార కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో చెన్నేకొత్తల్లి బొగ్గు కృష్ణా,ఆనంద, గుట్టూరు పిట్టబాబు, బోయ ఆనంద్,మజ్జిగ నాగరాజు,పరంధామ,తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల పరిరక్షించాలి

విశాలాంధ్ర-పెనుకొండ: ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు సోమవారం పెనుకొండ సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ధర్నా చేయడమైనది ఏపిటిఎఫ్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఉపాధ్యాయ అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలని పెనుకొండ పాత తాలూకా కేంద్రంలో జోనల్ బాధ్యులు మల్లికార్జున అధ్యక్షతన ఒకరోజు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా అధ్యక్షులు కోడూరు శ్రీనివాసులు మాట్లాడుతూ ఉపాధ్యాయ అపరిష్కృత సమస్యలు అయిన పిఆర్సి కమిటీని వెంటనే వేయాలని 30 శాతం ఐ ర్ ప్రకటించాలని సిపిఎస్ను రద్దు చేయాలని, పెండింగ్లో ఉన్న డిఎలను మంజూరు చేయాలని ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 117 రద్దు చేయాలని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తుంటే ఆ జీవోను రద్దు చేయకుండా గతంలో ఆరు రకాల ఉన్న పాఠశాలను ఇప్పుడు మరీ 9 రకాల పాఠశాలలుగా మారుస్తూ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నదని నిరసన వ్యక్తం చేశారు. మండల విద్యాశాఖ అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి రవిచంద్ర సంఘీభావం తెలిపి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను ప్రయోగశాలలుగా మారుస్తూ అనేక అసంబద్ధ విధానాలతో మొత్తానికి ప్రభుత్వ పాఠశాలలనే మూసివేసే ప్రయత్నం చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వివిధ డిమాండ్లతో కూడిన మెమొరాండంను ఆర్డిఓ కార్యాలయంలోని అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గిరిధర్ కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ జోన్ పరిధిలోని వివిధ మండల అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శులు అయిన గాజుల గోపాల్ , వెంకటరమణ నాయక్ ఆంజనేయులు చంద్రమౌళి చంద్ర సంజీవ రాయుడు, శ్రీనివాసులు మల్లికార్జున సీనియర్ నాయకులు రఘునాథరావు జవ్వాజి నాగరాజు శ్రీనివాసరావు, లక్ష్మానాయక్ గౌరీశ్వరి , వసంత లక్ష్మి, రాధిక మరియు ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అంగన్‌వాడి కేంద్రం మూసివేత

విశాలాంధ్ర-తాడిపత్రి: కేంద్ర ప్రభుత్వం కేంద్ర, రాష్ట్రస్థాయి నుండి నియోజకవర్గ స్థాయి వరకు సమగ్ర శిశు సేవ సంస్థను ఏర్పాటు చేసి, కార్యాల యాలు ఏర్పాటుచేసి, సిబ్బందిని నియమించి కోట్లు ఖర్చు చేసి అంగన్వాడి కేంద్రాలను ఏర్పాటు చేసి, అంగన్వాడి కేంద్రంలో టీచర్, ఆయాను నియ మించి గర్భవతులకు, బాలింతలకు, చిన్నపిల్లలకు, కిశోర బాలికలకు పౌష్టికాహారం పంపిణీ, చిన్నపిల్లలకు ఆటపాటలతో కూడిన విద్యను (ప్రీ స్కూల్) అందజేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడి కేంద్రాల ఏర్పాటు చేశాయి. కానీ దీనికి విరుద్ధంగా ప్రభుత్వ లక్ష్యాలను నీరు కారుస్తూ, పట్టణంలోని విజయనగర్ కాలనీకి చెందిన అంగన్వాడీ టీచర్ సమయ పాలన పాటించకుండా, నియమ నిబంధనలు అతిక్రమించి 11: 41 నిమిష ములకే విజయనగర కాలనీ అంగన్వాడి కేంద్రంను మూసివేసింది. ఈ విష యంపై విశాలాంధ్ర ఐసిడిఎస్ అధికారిణి షాజిదాబేగంను వివరణ కోరగా మే 1వ తేదీ నుండి 16వ తేదీ వరకు అంగన్వాడి కేంద్రంలో టీచర్ ఎనిమిది గంటల నుండి దాదాపు నాలుగు గంటల వరకు అంగన్వాడి కేం ద్రంలో తప్పక విధులు నిర్వహించాలన్నారు. అలావిధులకు రాకపోయినా, అంగన్వా డి కేంద్రం మూసివేసిన శాఖ పరమైన చర్యలు తీసుకోబడునని తెలిపారు.

రైతులు భూసార పరీక్షలు చేయించుకోండి

విశాలాంధ్ర-శింగనమల: భూసార పరీక్షా కేంద్రం, అనంతపురం నుండి ఏఓ శ్రీనాథ్ రెడ్డి హాజరయ్యారు ఈ కార్యక్రమం ఎంఈఓ అన్వేష్ కుమార్ ఆధ్వర్యంలో శింగనమల గ్రామంలో పి ఎ సి ఎస్ లో రైతులతోసమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులందరూ భూసార పరీక్షలు చేయించుకోవాలని, భూసార పరీక్షా పత్రాల ఆధారంగా ఎరువుల వాడకం చేపట్టాలని రైతులకు సూచించారు, భూసార పరీక్షలు ప్రతి 3 సంవత్సరాలకు ఒకసారి చేయించుకోవాలని, వి ఆకారంలో గోతులు తియ్యాలని, వ్యవసాయ పంటలకు 15 సెంటీమీటర్లు ,అలాగే పండ్ల తోటలు అయితే 3 అడుగుల లోతు తీయాలని, ఒక ఎకరానికి 4-5 సార్లు మట్టి నమూనా తీసి, వాటిని బాగా కలిపి ఎదురెదురు భాగాలని తీసి వేసి 1/2 కేజీ వచ్చే వరకు అలా చేసి తర్వాత వచ్చిన మట్టిని ల్యాబ్‌కి పంపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు అక్కమ్మ, విశ్వేశ్వరి, పి ఎ సి ఎస్, సి ఈ ఓ నారాయణస్వామి సిబ్బంది,రైతు సేవా సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల సంక్షేమం భద్రతే ధ్యేయం

విశాలాంధ్ర-రొద్దం: సత్యసాయి జిల్లా రొద్దం మండలం ఏం. కొత్తపల్లి గ్రామానికి చెందిన పి ఈరన్న, సంజీవప్ప రెండు నెలల కిందట మోటార్ బైక్ ప్రమాదంలో చనిపోయారు విధితమే. మృతులు తెలుగుదేశం పార్టీ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. రాష్ట్ర తెలుగుదేశం కార్యాలయం నుండి ఒకరికి ఒక్కొక్కరికి ఐదు లక్షల బీమా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తేజం పార్టీ అధినేత దేశం జాతీయ కార్యదర్శి నారా లోకేష్మంజూరు చేయడం జరిగింది. వారి కుటుంబాలకు బీమా చెక్కులు అందించడానికి రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ సోమవారం గ్రామానికి చేరుకొని బాధితుల కుటుంబాలకు అందజేయడానికి వచ్చిన సందర్భంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ భారతదేశంలో కార్యకర్తల సంక్షేమం కోసం భద్రత ధ్యేయంగా పాటుపడే పార్టీ టీడీపీ అని తెలిపారు. మంత్రి వారి కుటుంబ సభ్యులు కు చెక్కులు అందజేసి మృతుల చిత్రపటాలకు పూలమాల సమర్పించి అధైర్య పడకండి తెలుగుదేశం పార్టీ మేము మీకు అండగా ఉంటామని పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురుకూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వడదెబ్బపై అవగాహన

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మండలం మోపిడీ గ్రామం లో సోమవారం రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ఎండి షఫీ, సూపర్వైజర్ జి.శేఖర్ వడదెబ్బ పై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ వేసవి తీవ్రత పెరుగుతున్న దృశ్య ఉదయం 10 గంటల నుండి సాయంత్ర 4 గంటల వరకు బయట ఎండలో తిరగ రాదని ఎక్కడికైనా వెళ్లేటప్పుడు వెంట నీరు తీసుకెళ్లలని ,నల్లటి దుస్తులు ధరించరాదని,తెల్లటి కాటన్ దుస్తులు ధరించాలని కాలికి చెప్పులు, తలకు టోపి లేదా తలపాగా ధరించి,వెంట నీరు తీసుకొని బయటకు వెళ్లాలని తెలిపారు. ఎవరైనా ఎక్కువ సమయం ఎండలో పనిచేస్తే తలనొప్పి, తలతిరగడం నీరసం జ్వరం నాలుక ఎండిపోవడం స్పృహకోల్పోవడం లాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే చెట్టునీడకు తరలించి ప్రథమ చికిత్స అందించి ఆసుపత్రికి తరలించాలని సూచించారు. వేసవికాలంలో గృహంలో లభించే ద్రావపదార్థాలు బాగా తీసుకోవాలని, పుచ్చకాయ, కొబ్బరిబోండం లాంటి అధిక నీరు గల వాటిని తీసుకోవాలని సూచించారు.అనంతరం వారందరికీ వడదెబ్బ కు సంబంధించిన కరపత్రాలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పద్మావతి ముకుందర్ మరియు ఆశాలు పాల్గొన్నారు.

జేఎన్టీయూ పరీక్ష ఫలితాలు విడుదల

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ: జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం పరిధిలో ఏప్రెల్ నెలలో నిర్వహించిన పరీక్షలు బీటెక్ నాలుగవ సంవత్సరం రెండవ సెమిస్టర్ (ఆర్ 19), (ఆర్15) సప్లిమెంటరీ పలితాలు, ఎంసీఏ మూడవ సెమిస్టర్ (ఆర్ 21) సప్లిమెంటరీ పలితాలు, ఎంబీఏ మూడవ సెమిస్టర్ (ఆర్ 21) సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలను ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య ఆదేశాలతో విడుదల చేసినట్లు డైరెక్టర్ అఫ్ ఎవాల్యుయేషన్ ఆచార్య వి. నాగ ప్రసాద్ నాయుడు కంట్రోలర్ అఫ్ ఎక్సామినేషన్ ఆచార్య ఎ.పి. శివ కుమార్ గారు అడిషినల్ కంట్రోలర్స్ ఆచార్య జి.శంకర్ శేఖర్ రాజు, డాక్టర్ ఎస్. శ్రీధర్ తెలిపారు. పరీక్ష ఫలితాలను జేఎన్టీయూ వెబ్సైట్లో తెలుసుకోవచ్చని విద్యార్థులకు సూచించారు.

అనంత వెంకట్రామిరెడ్డికి ఘనంగా సన్మానం

విశాలాంధ్ర-డి.హీరేహాళ్ : మండలం రాయదుర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త మెట్టుగోవింద రెడ్డి అధ్వర్యంలో అనంతపురం వైయస్ఆర్ సిపి జిల్లా అధ్యక్షులు అనంతవెంకటరామి రెడ్డిని వారి నివాసంలో కలిసి సన్మానిచారు ఈ కార్యక్రమ్‌లో మండల కన్వీనర్ రవీంద్రనాథ్ రెడ్డి తాలూకా బూత్ కన్వీనర్ అంజిరెడ్డి సీనియార్ నాయకులు రహంతుల్లా జిల్లా, సందీప్ పటేల్, జిల్లా కార్యదర్శి ఎం.మంజునాథ, మేటి ఈశ్వర్ గౌడ్, సింగాడి మంజునాథ, మొండి జయరాంరెడ్డి, కల్యం చిత్రయ్ మరియు నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చొరవతో వీధిలైట్లు ఏర్పాటు

విశాలాంధ్ర-తాడిపత్రి: గన్నేవారి పల్లి పంచాయతీ ఆటోనగర్ సమీపంలో ఉన్న జెసి ప్రభాకర్ రెడ్డి స్వర్ణకారుల కాలనీ నందు ఎమ్మెల్యే జెసి. అస్మిత్ రెడ్డి చొరవతో వీధిలైట్లు ఏర్పాటు చేసినట్లు స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడు జాకీర్ హుస్సేన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ జెసిపిఆర్ కాలనీ నందు వీధిలైట్ లేక రాత్రి సమయంలో కాలనీలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామన్నారు. దీంతో వెంటనే ఎమ్మెల్యే జెసి. అస్మిత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జేసి. ప్రభాకర్ రెడ్డి స్పందించి జెసిపిఆర్ స్వర్ణకారుల కాలనీ నందు వీధిలైట్లు ఏర్పాటు చేశారన్నారు. కాలనీ నందు వీధిలైట్లు ఏర్పాటు చేసినందుకు ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డిలకు గన్నెవారి పల్లి మాజీ సర్పంచ్ చింబలి వెంకటరమణ, ఈఓఆర్డి వెంకటేష్, పంచాయతీ సెక్రెటరీ రామకృష్ణ, సచివాలయం సెక్రెటరీ రాజేష్ లకు కాలనీ ప్రజలు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెసిపిఆర్ స్వర్ణకారుల కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్రుడి 332వ ఆరాధనలు

విశాలాంధ్ర-కణేకల్లు: కనేకల్ గ్రామంలోని కోట్టాలలోని తారక రామ్ నగర్ వెలిసిన వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో వీరబ్రాహ్మేంద్ర స్వామి ఆరాధన 332 గురుపూజా మహోత్సవాలు. మంగళవారం ఉదయం 8గంటల నుండి పూజ కార్యక్రమాలు నిర్వహించి తదుపరి అన్నదాన సంతర్పణ కార్యక్రమం జరుగును మరియు రాత్రి 7గంటల నుండి నుండి 1 గంట వరకు భజన కార్యక్రమాలు తదుపరి గణపతి పూజ, మరియు అభిషేకం ,పూజలు మరియు హెూమం జరుగును. 07-05-2025 బుధువారం రోజున ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు (శ్రీ వీరబ్రాహ్మేద్ర స్వామి) వారి ఊరేగింపును తారకరామానగర్ నుండి శ్రీ చిక్కనేశ్వర స్వామి దేవాలయం వరకు నిర్వహించును. భక్తదులు అందరు విచ్చేసి స్వామి వారి దివ్యా ఆశీసులు పొంది, ఈ కార్యక్రమమును జయప్రదం చేయాలగలరని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

పంపనూరు ఆలయ సిబ్బందికి డ్రెస్ కోడ్ పంపిణీ

విశాలాంధ్ర - ఆత్మకూరు : మండల పరిధిలోని పంపనూరు దేవాలయంలో పనిచేస్తున్న అర్చకులకు సిబ్బందికి సాంప్రదాయ దుస్తులు పంపిణీ చేసింది. వీరంతా ఆలయంలోకి వచ్చినప్పుడు ఈ వస్త్రధారణ చేసి రావాల్సి ఉంటుందని ఈవో బాబు తెలిపారు. దేవదాయ శాఖ తమకు డ్రెస్ కోడ్ నిర్ణయించడంపై అర్చకులు సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు.